గుంటూరు తూర్పు

ధర వరలు

ఎస్టేట్ రైతుబజారులో ధరలు నిన్న,టివి... (త్రీలో ఒక్కంటికే రూ.లో) 14, వంగ 20, బెండ 26, పచ్చిమిర్చి 46, కాకర 42, క్యారెట్ 24, క్యాబేజీ 18, బీట్ 40, దొండ 45, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 35, దోస 34, పొట్ట 25, చామ 23, గోంగూర 10, తోటకూర 15, చుక్కకూర 15, మెంతికూర 5, కొత్తి మీర 20, పుదీనాపూర్ 25, కీర 42, క్యాప్సికం 65, ఆలం 75, ఫ్రెంచి బీన్స్ 60, సొర 10, ఆరటి 8.

- న్యూస్‌టుడే, పట్నబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

స్పందన: ఎల్‌బీనగర్ ప్రధానరోడ్డులో చెత్త కుప్పలు తొలగించకపోవడంతో వీధి అపరిశుభ్రంగా ఉందని స్థానికుడు అహ్మద్ అలీ మేమున్నాం.. మీకు తోడుగాకు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు. ☛ చేనేతకాలనీ మూడోలైన్ పైపు కాలువల్లో పూడికలు చేరి మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు మనోహర్ మేమున్నాం.. మీకు తోడుగాకు పిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారులకు తెలియజేయడంతో పూడికలు తీయించారు. - న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

ఎస్సీ వకుల్ జిందాల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న డీఎస్సీ మురళీకృష్ణ, సీఐ బ్రహ్మం, ఎస్సై వెంకట రవి

ప్రతిభకు ప్రశంస

గుంటూరు నేరవార్తలు: బోలీ కేసులో ఇద్దరు దొంగలను అరెస్టు చేసి రూ. 38 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు జప్తు చేసిన పోలీసులకు గురువారం ఎస్సీ వకుల్ జిందాల్ తన కార్యాలయంలో రివార్డు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. నార్త్ డీఎస్సీ మురళీకృష్ణ, మంగళగిరి రూరల్ సీఐ బ్రహ్మం, దుగ్గిరాల ఎస్సై వెంకటరవి, సిబ్బందికి వాటిని అందుకున్నారు.

ప్రయోగాత్మక బోధన.. ఉపాధి అవకాశాలకు సాధన

న్యూస్‌టుడే – గుంటూరు విద్య

బయో టెక్నాలజీ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ మొక్కలు ఉత్పత్తి చేసే సాంకేతిక విధానం కణజాలవర్ధనం (టిష్యూకల్చర్) గురించి గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో విద్యార్థినులకు ప్రయోగాత్మకంగా బోధిస్తున్నారు. తరగతి గదులో బోధనతోపాటు ఇలా ప్రత్యేకంగా ఇంక్యుబేషన్ ల్యాబ్‌ను రూపొందించారు. ప్రయోగాత్మకంగా మొక్కల ఆకులు, కాండాలు వినియోగించి వాటి కణజాలంలోని జీవాన్ని ఆత్మజీవం చేసేందుకు తగినంత కాంతి, గాలి, నీరు వంటి సమతుల్య వాతావరణం కల్పించి.. మొక్కలు ఉత్పత్తి చేసేందుకు వీలు కలుగుతుందని వృక్షశాస్త్ర విభాగాధిపతి సంతోషిమమారి ఆధ్వర్యంలో విద్యార్థినులు ప్రయోగాత్మకంగా నేర్చుకుంటున్నారు. ఇలాంటి ప్రయోగాలు చేయడం ద్వారా కొత్త విషయాలు నేర్చుకునేందుకు అవకాశం ఉంటుందని అధ్యాపకులు చెబుతున్నారు. ☛ ల్యాబ్‌లో నియంత్రిత సూక్ష్మజీవ రహిత వాతావరణం ఉండేలా జాగ్రత్త వహిస్తున్నారు. మొక్కలు పెరిగేందుకు అవసరమైన కిరణజన్యసంయోగాన్ని క్రియ పద్ధతులతో వాటిని పెంచుతున్నారు.

టిష్యూకల్చర్ ల్యాబ్‌లో మొక్కల ఉత్పత్తి తీరు వివరిస్తున్న అధ్యాపకురాలు సంతోషిమకుమారి

విస్తృత ఉపాధికి అవకాశాలు..

డిగ్రీ స్థాయిలోని సంవత్సరం మూడో సెమిస్టర్‌లో వచ్చిన మార్కులు ఫిరయోగాలకు 50 మార్కులు ఉంటాయి. టిష్యూకల్చర్‌ను మళ్లాగా నేర్చుకోవడం వల్ల ఉద్యోగం, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవచ్చు. రైతుల అవసరాలకు అనుగుణంగా తక్కువ సమయంలో ఎక్కువ మొక్కలను ఉత్పత్తి చేసే అంజకీయవచ్చు. ఇప్పటికే ఈ విధానం ద్వారా అరటి, టేకు, శ్రీగంధం, ఎర్ర చందనం మొక్కలను ఉత్పత్తి చేస్తున్నారు. అంతరించి పోతున్న వృక్షజాతులు, ఔషధ మొక్కలను ఈ విధానంలో కాపాడుకోవచ్చని అధ్యాపకులు చెబుతున్నారు. టిష్యూకల్చర్, ఇంక్యుబేషన్ ల్యాబ్‌లు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, లాంచింలో మాత్రమే ఉన్నాయి. కళాశాలల్లో ఎక్కడా లేవు. ప్రభుత్వ మహిళా కళాశాలలోని ల్యాబ్‌లను పలు జూనియర్ కళాశాలల అధ్యాపకులు పరిశీలించి విద్యార్థులకు బోధన చేస్తున్నారు.

విద్యార్థుల్లో సామర్థ్యాల పరిశీలన

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: తరగతుల వారీగా ప్రతి విద్యార్థిలో తగిన సామర్థ్యంఉందేలా బోధన సాగాలని డీఈఓగా డాక్టర్ షేక్ సలీంబాషా పేర్కొన్నారు. గురువారం ఏటీ ఆగ్రహారం ఎన్‌కేటీఎం ఉన్నత పాఠశాల, లాలాపురంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో తనిఖీ చేశారు. విద్యార్థుల్లో సామర్థ్యాలను పరిశీలించారు.

విద్యార్థులతో డీఈఓగా సలీంబాషా

సీపీఐ నేత నల్లకన్నుకు నివాళి

నెహ్రూనగర్: రాజ్యసభ మాజీ సభ్యుడు, సీపీఐ కేంద్ర కార్యవర్గ మాజీ సభ్యుడు ఆర్. నల్లకన్ను ఆదర్శనీయులని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. గురువారం కొత్తపేటలోని కార్యాలయంలో నల్లకన్ను సంస్మరణ సభ నిర్వహించారు. రాదాకృష్ణమూర్తి, మాల్యాద్రి, ఆరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

దానా సమస్త

మహారాష్ట్ర (గుంటూరు శాఖ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో ఓ.యస్. నెం. 249/2022

పిటిషన్ :

వారసులు లక్ష్మీ సాహితి ఆమడ. ...వాది

మరియు

అనుచ వెంకట మాధవ బ్రహ్మాలు ...ప్రతివాదులు

కు,

కడ ప్రతివాది:నెక్క అరుణ్ బోసి, తండ్రి: సత్యనారాయణ,నివాసం:బోర్డ నెం.20-8-10, చిన్న ఫులను వారి పిధి,పొట్టా దగ్గర, నంగేన్ గుంట, గుంటూరు. పై నెంబరు దాకాలో కడ ప్రతివాది అయిన మీకు సమన్లు నిమిత్తం రి.**05-03-2026**కు వాయిదా మేమొకరు.కాపున వాయిదా రోజు ఉ.గం.**10-30**కు.అంట పై కోర్టు వారి యెదుట హాజరై మీకు సంబ్రతీలలు తెలుపుకొగలరు. లేనిచో మీ పరిశ్రమయిన దావాలంగా కొట్టివేయ బడును.

(శ్రీ కోర్టు వారి ఆజ్ఞలను బ్రకారం)

వాయిదా తేది:05-03-2026

చంద్రశేఖర్ వెంకట రామయ్య, బార్ అసోసియేట్, 2/10 బ్రాడీపేట, గుంటూరు, సెల్:97014 44860

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. DIST. JUDGE :: GUNTUR

E.P No: 27/2024 in O.S.No. 415/2018

Between:

Guma Bapi Raju ...D.Hr

And

Baltula Govinda Rajulu ...J.Dr

ఈ నెంబరు ఇ.పి.లో శ్రీ కోర్టువారు జి.డి.ఆర్. ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఆస్తిని బహిరంగ వేలంనిమిత్తం **ది.12-03-2026**కు వేసియున్నారు. కనుక సదరు వేలంలో పాటపాడుకొనవలసినవారు ఆ రోజున పై కోర్టువారి ఎదుట ఉ.గం.**10-30**కు హాజరు అయి పాట పాడవలసి వచ్చినట్లు ఇందు మూలంగా తెలియజేయడమైనది.

Schedule: Guntur Dt., Guntur Sub-Dt, within Guntur Municipal Corporation area (Kakani Road) from Guntur to Vijayawada Main Road; Navabharat Colony; Guntur. D.No.454; out of Ac. 4.00; Old Municipal Assessment No. 42429/129/A; New Assessment No. 1021067141; Old Door.No.15-11-140/1; New Door.No.15-11-62, RCC roof house with ground and first floors; in an extent of 190sq.Yards is being bounded by: **East:**Compound wall of this property and property of Mudigonda Sivaiah, Durga Rao and others-60ft.; **South:** Compound wall of this property and property of Guraka Ramathulasamma-28.6ft.; **West:** Property of Ravuri Obul Reddy and Malla Sambaiah,60ft.; **North:** Compound wall of this property and Municipal Road, 28.6ft.; Within these boundaries an extent of 190Sq.Yds; RCC roof house.

(శ్రీ కోర్టు వారి ఆజ్ఞలను ప్రకారం)

డి.హెచ్.ఆర్.నెం:20,00,000/-

ఆమీనా విలువ:1,30,00,000/-

వేలం తేది:12-03-2026.

వోల్టు:ది.28-10-2021న గుంటూరు కోర్టు ఆనరేట్ ఆర్డర్ ప్రాంతం ఇబ్రహీమ్ కొత్తపేట, గుంటూరు వారిది రూ.8,00,000/-లకు తనిఖా చేయబడినదిగుంది.

A.R. SRINIVASA MURTHY
Advocate, 2nd Line, Krishna Nagar, GUNTUR. Cell : 8019326548

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. DIST. JUDGE :: GUNTUR

E.P No: 28/2024 in O.S.No. 416/2018

Between:

Pallapothu Sambasiva Rao ...D.Hr

And

Baltula Govinda Rajulu ...J.Dr

ఈ నెంబరు ఇ.పి.లో శ్రీ కోర్టువారు జి.డి.ఆర్. ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఆస్తిని బహిరంగ వేలంనిమిత్తం **ది.12-03-2026**కు వేసియున్నారు. కనుక సదరు వేలంలో పాటపాడుకొనవలసినవారు ఆ రోజున పై కోర్టువారి ఎదుట ఉ.గం.**10-30**కు హాజరు అయి పాట పాడవలసి వచ్చినట్లు ఇందు మూలంగా తెలియజేయడమైనది.

Schedule: Guntur Dt., Guntur Sub-Dt, within Guntur Municipal Corporation area (Kakani Road) from Guntur to Vijayawada Main Road; Navabharat Colony; Guntur. D.No.454; out of Ac. 4.00; Old Municipal Assessment No. 42429/129/A; New Assessment No. 1021067141; Old Door.No.15-11-140/1; New Door.No.15-11-62, RCC roof house with ground and first floors; in an extent of 190sq.Yards is being bounded by: **East:**Compound wall of this property and property of Mudigonda Sivaiah, Durga Rao and others-60ft.; **South:** Compound wall of this property and property of Guraka Ramathulasamma-28.6ft.; **West:** Property of Ravuri Obul Reddy and Malla Sambaiah,60ft.; **North:** Compound wall of this property and Municipal Road, 28.6ft.; Within these boundaries an extent of 190Sq.Yds; RCC roof house.

(శ్రీ కోర్టు వారి ఆజ్ఞలను ప్రకారం)

డి.హెచ్.ఆర్.నెం:20,00,000/-

ఆమీనా విలువ:1,30,00,000/-

వేలం తేది:12-03-2026.

వోల్టు:ది.28-10-2021న గుంటూరు కోర్టు ఆనరేట్ ఆర్డర్ ప్రాంతం బిబిజాన్, కొత్తపేట, గుంటూరు వారిది రూ.8,00,000/-లకు తనిఖా చేయబడినదిగుంది.

A.R. SRINIVASA MURTHY
Advocate, 2nd Line, Krishna Nagar, GUNTUR. Cell : 8019326548

ఎండిపోయిన మొక్కలు

కళ తప్పిన విగ్రహాలు

కళ తప్పి.. ఏడాదిన్నరకే వెలవెల

గుంటూరు నగరం, న్యూస్‌టుడే

రైల్వేస్టేషన్ పశ్చిమవైపు ఏడాదిన్నర క్రితం చేసిన సుందరీకరణ పనులు వెలవెలబోతున్నాయి. నిర్వహణ లోపించి పచ్చదనం కోల్పోయి మొక్కలు ఎండిపోయి, పచ్చిక దెబ్బతిన్నాయి. గుంటూరులో అమృత్ భారత్ పథకంలో రూ.కోట్లతో స్టేషన్ నీను అధునికీకరించారు. సౌకర్యాలు, స్థానిక సంస్కృతిని ప్రతిబింబించే డిజైన్‌లు, వినూత్నమైన ఫ్లెట్‌ఫారంలు తీర్చిదిద్దారు. పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేశారు. నిధులు ఖర్చు చేయడం వరకే మా పని అన్నట్లుగా అధికారులు తీరు ఉంది. గత నాలుగు నెలలుగా స్టేషన్‌లో పశ్చిమవైపు ఓపెన్ ఏరియాలో ఉన్న విగ్రహాలు, పొంటెయిన్, లాన్, మొక్కలు నిర్వహణను గాలికొదిలేశారు. ఏడాదిన్నర క్రితం చేసిన మొక్కలు, లాన్ ఎండిపోయాయి. లాన్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. భవనాల ప్రారంభోత్సవ సమయంలో వేసిన పూల మొక్కలూ పాడైపోయాయి. బుద్ధుడు తదితర విగ్రహాలు కాంతి హీనంగా కనిపిస్తున్నాయి.

జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రారంభం

నెహ్రూనగర్: జన సైనికుల సంక్షేమానికి ఆ పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ కృషి చేస్తున్నారని మిర్చి యార్డు ఛైర్మన్‌కుంటల మల్లిక్ అన్నారు. గురువారం నెహ్రూనగర్‌లో డివిజన్ అధ్యక్షుడు పులిగడ్డ నాగేశ్వరావు ఆధ్వర్యంలో జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. నగర సంయుక్త కార్యదర్శి పులిగాళ్ల గోపి, టిడ్కో గంట శ్రీనివాసరావు, తోటకూర గోపరావు, అప్పల హరి కోటేశ్వరరావు, ఇక్కురి రాము పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు ప్రారంభంచిన మల్లిక, నాగేశ్వరరావు, గోపి

బలవంతంగా భూములు సేకరిస్తే ఆందోళన చేస్తాం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: అమరావతి రాజధాని ఔటర్ రింగ్‌రోడ్డుకు బలవంతంగా భూసేకరణకు ప్రయత్నిస్తే రైతు సంఘాలు ఆందోళనకు దిగుతాయని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచమాటి అజయ్‌కుమార్ చెప్పారు. గురువారం బ్రాడీపేటలోని కార్యాలయంలో రైతు సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు ఇప్పటి వరకు విధి, విధానాలతోపాటు ఎంత భూమి పోతుందో స్పష్టత లేకుండా ప్రభుత్వం ఆయోమయానికి గురి చేస్తోందన్నారు. అధికారులను అడిగితే సమాధానం చెప్పట్లేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహించకుండా ప్రభుత్వం ముందుకెళ్తే ఆందోళన చేస్తామన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్ల రామకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 28న సీఆర్‌డీయూ కార్యాలయంలో రింగ్‌రోడ్డు ప్రభావిత రైతుల సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, రామకృష్ణ

పన్ను బకాయిలపై ఖాళీ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలో ఖాళీ స్థలాల పన్ను చెల్లించని వారి స్థలాల వద్ద బకాయిల వివరాలతో హెచ్చరిక బోర్డులను రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు రూ.80 కోట్లకుపైగా ఖాళీ స్థలాల పన్ను బకాయిలు కావాల్సి ఉందన్నారు. ఆర్‌ఎల వారీగా పెద్ద మొత్తంలో బకాయిలున్న 10 మంది స్థలాల్లో బోర్డులను ఏర్పాటు చేశారు. జీఎంసీ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ లేఔటే మార్చి 1 నుంచి 25 శాతం అపరాధ ఆస్తి పన్ను బకాయి రూ.132 కోట్లని, ఇప్పటికే రుసుం జమచేయడంతో తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల ప్రతిని ధులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశామని, ప్రైవేటు బకాయిదారులకు డిమాండ్ నోటీసులు, స్టికర్లు పంపిణీ చేశామని అధికారులు వివరించారు. ఆస్తిపన్ను చెల్లించని వారి ఇళ్ల గోడలపై బకాయిల వివరాలు ప్రకటిస్తామన్నారు. డీఆండ్‌ట్రేడ్ లైసెన్స్‌ల ఫీజుల బకాయిలున్న వారు నెలాఖరులోగా చెల్లించాలని, లేకపోతే ఆస్తి పన్ను బకాయిలు రూ.132 కోట్లకు చేరుతుందని తెలిపారు.

ఖాళీస్థలంలో బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ సిబ్బంది

కంటి ఆరోగ్యం కాపాడుకోవడం అవసరం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ట్రాఫిక్ విధులు నిర్వహించే పోలీసులు దుమ్ము, దూళి నుంచి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అవసరమని ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. అగర్వాల్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు గురువారం పోలీసు కార్యాలయంలో ట్రాఫిక్ పోలీసులకు ఉచితంగా 150 కళ్లజోళ్లు ఎస్పీ వకుల్ జిందాల్ చేతుల మీదుగా అందించారు. ఆసుపత్రి నిర్వాహకులను ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు అశోకకుమార్, సింగయ్య, వైద్యులు శ్రీకాంత్, కల్పనారెడ్డి, సుబాష్ చన్, జయకుమార్, శివాని, ప్రసన్న పాల్గొన్నారు.

సీఐ అశోక్‌కుమార్‌కు కళ్లజోడు అందిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

ఆక్రమణలు.. అనధికార బ్యానర్ల తొలగింపు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో శంకరవిలాస్ ఆర్‌ఓబీ పనులు, ఐరన్‌డ్రీడియల్ పరీక్షల ధృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రధాన రహదారులు, డైయింగ్ వద్ద ఆక్రమణలను తొలగించేందుకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు గురువారం ప్రత్యేక కార్యచరణ చేపట్టారు. ఆక్రమణదారులు స్పందించగా తొలగింపేనాలు లేదంటే తొలగింపులో జరిగే నష్టానికి వారే బాధ్యత వహించాలని కమిషనర్ మయూర్ అశోక్ హెచ్చరించారు. ఆమరావతిరోడ్డు, జీటీ రోడ్డులోని పలు ప్రాంతాల్లో 47 ఆక్రమణలను తొలగించారు. ఇది నిరంతర ప్రక్రియగా ఉంటుందన్నారు. ఆక్రమణల తొలగింపుపై రోజువారీ నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. నగరంలో విచ్చలవిడిగా డివైడర్లు, రహదారులు, విద్యుత్తు స్తంభాలపై ఫ్లెక్సీ బ్యానర్లు కడుతున్నారని, అలాంటివారెవైనా అనధికరంగా విధించినట్నట్లు తెలిపారు. అనధికార బ్యానర్లు ప్రింట్ చేసే ప్రెస్‌పైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పార్కుసారథితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

మైనార్టీల ప్రగతికి ప్రత్యేక కార్యాచరణ

ఎస్టేట్ సర్కిల్, న్యూస్‌టుడే: మైనార్టీల సంక్షేమం, ఆర్థిక ప్రగతికి ప్రత్యేక కార్యాచరణ ద్వారా ముందుకెళ్తున్నామని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ తెలిపారు. క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మైనార్టీ వెల్ఫేర్ జిల్లా సంక్షేమశాఖ అధికారి పార్థసారథితో ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. వీఎంసీపైన కార్యక్రమం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలన్నారు. చౌత్రా సెంటర్‌లో పాత ఆసుపత్రి వద్ద కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సాధికార కేంద్రం ఏర్పాటు చేయాలని, ఆనందపేటలో శ్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు.

జీఎస్టీ ఉద్యోగుల కార్యవర్గాల ఎన్నిక

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న సాగర్, రమణ

పట్టబజారు, న్యూస్‌టుడే: ఏపీ జీఎస్టీ ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుంటూరు-1 డివిజన్ అధ్యక్షుడిగా ఎన్‌వీ సవన్‌కుమార్, కార్యదర్శిగా టి.సురాజ్‌కోర్, డివిజన్-2 అధ్యక్షుడిగా జి.శ్రీనుబాబు, కార్యదర్శిగా ఎ.సుధాకరాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రమేష్, కార్యదర్శి చింతల కల్యాణ్‌కుమార్, వ్యవసాయశాఖ అధ్యక్షుడు చొదరి పురుషోత్తమనాయుడు, ఏపీఎస్టీటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రమణ నూతన కార్యవర్గాలను అభినందించారు. ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కమిషనర్ చెప్పారు. సభ్యుల సహకారంతో అసోసియేషన్ ఉన్నతికి కృషి చేస్తామని శ్రీనుబాబు తెలిపారు.

వీధి శునకాల నుంచి రక్షణ కల్పించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: వీధి శునకాల సమస్యపై ప్రజల నుంచి పిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా పాలనాధికారి తమీమ్ అన్సారియా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ పీడీయో సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, బ్యూక్రాస్, ఎన్జీవోలు, వెటర్నరీ వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పగలు, రాత్రి తేడా లేకుండా శునకాలు ప్రజలపై దాడి చేస్తున్నాయని, వాటి నుంచి రక్షణ కల్పించాలని ఆదేశించారు. వీధిపశువులను పట్టుకుని ఏపీసీఎల్‌పీ నిర్వహించాలన్నారు. మార్చిలో, మాంసం దుకాణాల వద్ద వ్యర్థాల నిర్వహణ పకడ్చుదీగా చేపట్టాలని సూచించారు. శునకాల కోసం ప్రత్యేక పీడింగ్ బోర్డుల కేటాయించాలన్నారు.

వృద్ధుడి మృతిపై కేసు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జీజీహెచ్ ప్రధాన ద్వారం ఎదుట గుర్తుతెలియని 60 ఏళ్ల వృద్ధుడు మృతి చెందిన ఘటనపై గురువారం కేసు నమోదు చేసినట్లు కొత్తపేట ఎస్సై వీరయ్యచౌదరి తెలిపారు. మృతుని వివరాలు తెలిసినవారు కొత్తపేట పోలీసులను సంప్రదించాలన్నారు.

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నేడు

నగరపాలక సంస్థ: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం పాత తాలూకా కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు, 30 శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏల విడుదల చేయాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

28న ఐటీ కెరీర్ గైడెన్స్.. ఉద్యోగ మేళా

కలెక్టరేట్(గుంటూరు): కలెక్టర్ మ్యూట్ ఆధ్వర్యంలో ఈనెల 28న ఐటీ కెరీర్ గైడెన్స్, ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ మ్యూట్ పొందర్, సీతఁ, పణేరాజ్ జాతిగాయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీ రంగంలో ప్రస్తుతమున్న అవకాశాలు, కంపెనీలు ఆశించే ప్రస్తుత జ్ఞాన, గ్రాడ్యుయేషన్ అనంతరం సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రవేశించే మార్గాలు, ఇంటర్‌న్‌షిప్‌లో ఉద్యోగావకాశాలు ఎలా పొందవచ్చనే వివరిస్తారన్నారు. అరండల్‌పేటలోని వి రాయల్ హెచ్ హాటల్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ముందస్తుగా పేర్ల నమోదుకు 96979 69188 నంబరులో సంప్రదించవచ్చునన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్ లోన్ సెంటర్ (RACPC), గుంటూరు, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004. ఇ-మెయిల్ : sbi.05256@sbi.co.in

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ జ. రాజా, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం. 98665 17989

ఆస్తి తనిఖీ కొరకు: 96032 88555

APPENDIX – IV-A [SEE PROVISO TO RULE 8(6) R/W 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) r/w రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

యూనియన్ బ్యాంక్‌కుమనకు మరియు బ్రహ్మకోసం ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారు **బుజగ్రహీత :** శ్రీ పోట్టూరి రంజిత్ కుమార్, తండ్రి: హరి నారాయణ, ఫ్లాట్ నెం. 302, (జీ.హెచ్ సిటి నవన్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ అపార్ట్‌మెంట్ లో, స్క్వేర్ ఫీ. వి దర్శన, 225 జీన్, భవానీపురం, బ్యాన్ రోగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034 వారి నుండి **కిమాండ్ నోటీసు తేదీన తేది.22.12.2023** ప్రకారం **తేది 22.12.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **మొ. 24,51,568/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల యభై వేల ఐదు వందల అరవై ఎనిమిది ర

గుంటూరు పశ్చిమ

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గజ్జల మాధవి

36 మందికి సీఎం సహాయనిధి

పట్టాభిపురం నివిధ రకాల వ్యాధులతో బాధపడుతూ పైర్వం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గజ్జల మాధవి పేర్కొన్నారు. 36 మంది బాధితులకు రూ.39,96,998 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను క్యాంప్ కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలను పేద్రాగా అమలు చేస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు పశ్చిమలో 464 మందికి రూ.6.69 కోట్ల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు అందజేశామని వివరించారు.

మేమున్నా.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

? ఖాళీ డేటా 1/1ఓవి బ్రైన్‌లో దూరాలి పక్కన చెత్తతో మూడిన వర్షాలు చేరుకునేపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. - **స్థానికులు** ✔ పారిశుద్ధ్య సిబ్బందితో వర్షాలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - **ఎన్.ఎస్.ఎ.ప్రసాద్, శానిటరీ సూపర్‌వైజర్**

? చుట్టుగుంట సెంటర్‌లోని ఎస్‌బీఐ వద్ద కాలువలో మురుగు మందుకు కదలకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. - **స్థానికులు** ✔ సిబ్బందిని పంపి కాలువలో పూడిక తీయిస్తాం. - **నాగేశ్వరరావు, జీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

బృందావన శ్రీనివాసుడి వార్షికోత్సవాలు ప్రారంభం

గుంటూరు సాంస్కృతికం: బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయం 27వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు సభా కార్యక్రమాన్ని ఆలయ పాలకమండలి ప్రధాన కార్యదర్శి బొర్లా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. నోరి నారాయణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన సభలో గందిమళ్ల ఆనందశ్రమం ప్రసన్నానందగిరిస్వామి, శృంగేరి విరూపాక్ష శ్రీపీఠం పీఠాధిపతి గంధర్వానందభారతి మహాస్వామి, కారంచేడు వాకిట్లశిల ఉత్తర పీఠాధిపతి విశ్వంభరానందగిరిస్వామి ప్రసంగించారు. డాక్టర్ నిమ్మల శేషయ్య, భాజపా నాయకురాలు యర్రపాటి సుధారాణి, విద్యావేత్త నూతలపాటి తిరుపతయ్య మానం శ్రీనివాసరావు, కోగంటి వేంకట శ్రీరంగనాయకి పాల్గొన్నారు. వక్తలు బ్రహ్మోత్సవాల విశేషాలను వివరించారు. భారతీ దార్శిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొట్టపల్లి సత్యనారాయణ, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు, సూర్యదేవర వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటూరుకి నాగేశ్వరరావు, కన్నెగంటి బుచ్చయ్యతదర, అయినంపల్లి సుధాకర్, బందారు సాంబశివ సుధారాణి, విద్యావేత్త రావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

మాట్లాడుతున్న గంభీరానంద స్వామి

వైభవంగా అనఘ దత్తాత్రేయ స్వామి కల్యాణం

గుంటూరు సాంస్కృతికం: మారుతీనగర్‌లోని కంది కామకోటి పీఠ మామిడి దేవాలయం 40వ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా లక్ష మోదక సహిత శ్రీలక్ష్మీ గణపతి స్వామి ప్రతిష్ఠా హోమం జరిగింది. అనఘ దత్తాత్రేయ స్వామి కల్యాణం నిర్వహించారు. ప్రత్యేకంగా లక్ష్మీగణపతికి పుష్ప శయనోత్సవం చేశారు. శుక్రవారం ఉదయం 11.58 గంటలకు లక్ష్మీ గణపతి స్వామి విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆలయ పాలకమండలి కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్, కార్పొరేటర్ రామారావు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ఎండిపోయిన మొక్కలు

రూపు మారిన విగ్రహాలు

కళ తప్పి.. పడాదిన్నరకే వెలవెల

గుంటూరు నగర, న్యూస్‌టుడే: రైల్వేస్టేషన్ పశ్చిమవైపు ఏడాదిన్నర క్రితం చేసిన సుందరీకరణ పనులు వెలవెలబోతున్నాయి. నిర్వహణ గాలికి వదిలేయడంతో విగ్రహాలు రంగులు పోయి మసకబారాయి. సుందరీకరణలో భాగంగా నాటిన మొక్కలు, వచ్చిన దెబ్బతిన్నాయి. గుంటూరులో అమృత్ భారత్ పథకంలో భాగంగా 2024లో రూ.కోట్లతో స్టేషన్‌ను ఆధునికీకరించారు. సౌకర్యాలు, స్థానిక సంస్కృతిని ప్రతిబింబించే డిజైన్‌లు, విశాలమైన ప్లాట్‌ఫారంలు తీర్చిదిద్దారు. పార్కింగ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేశారు. నిధులు ఖర్చు చేయడం వరకే మా పని అన్నట్టుగా అధికారులు తీరు ఉంది. గత నాలుగు నెలలుగా స్టేషన్‌లోని పశ్చిమవైపు ఓపెన్ ఏరియాలో ఉన్న విగ్రహాలు, పాంటెయిన్, లాన్, మొక్కల నిర్వహణను గాలికొదిలేశారు. ఏడాదిన్నర క్రితం వేసిన మొక్కలు, లాన్ ఎండిపోయాయి. లాన్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో పిచ్చి చెట్లు పెరిగిపోయాయి. జవహర్ ప్రారంభోత్సవ సమయంలో వేసిన పూల మొక్కలూ పాడైపోయాయి. బుద్ధుడు తదితర విగ్రహాలు కళావిహీనంగా కనిపిస్తున్నాయి.

ప్రాణాలు హరిస్తున్న పారాక్వాట్ గడ్డిమందును నిషేధించాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఆత్మహత్యలకు కారణమవుతున్న ప్రాణాంతక గడ్డిమందు పారాక్వాట్‌ను తక్షణమే నిషేధించాలని ఎమ్మెల్యే గజ్జల మాధవి కోరారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం జీరో అవర్‌లో ఆమె మాట్లాడారు. పారాక్వాట్ గడ్డిమందు అయినప్పటికీ సైలెంట్ కిల్లర్‌గా మారిందన్నారు. క్షణికావేశంలో తీసుకునే ఆత్మహత్య నిర్ణయాల్లో ఈ గడ్డిమందు ప్రధాన సాధనంగా మారుతోందని, కేవలం 5 మిలీ తీసుకున్నా శరీరంలోని కీలక అవయవాలు పూర్తిగా దెబ్బతిని ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీనికి సరైన విరుగుడు లేకపోవడంతో ఇది అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు గడ్డి మందును తక్షణమే నిషేధం విధించాలన్నారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ. లో): టమాట 13, వంగ 14, బెండ 39, పచ్చిమిర్చి 37, కాకర 39, దీర 34, క్యాబిఫ్లవర్ 22, క్యాబేజి 18, క్యారెట్ 26, దొండ 26, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుళ్లు 24, దోస 24, పొర 12, పొట్లకాయ 20, అరటికాయ 10, పెద్ద చిక్కుళ్లు 45, చామదుంప 23, బీట్‌రూట్ 24, ముసుగ 15, కీందోసకాయ 40, టీన్స్ 55, క్యాప్సికమ్ 55, కాత్రిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 55, అల్లం 70, వెల్లుల్లి 145. - **న్యూస్‌టుడే, పట్టాభిపురం**

పడవీ విరమణ

శుభాకాంక్షలు

గత 39 సం॥లుగా బ్యాంకింగ్ సేవలతో వినియోగదారుల లేకుండా పనిచేస్తూ, ఎంతోమంది భాగ్యదాయుల మన్ననలు పొంది, తోటి ఉద్యోగుల పట్ల మమకారం చూపిస్తూ విజయవంతంగా పదవీ విరమణ చేస్తున్న మీకు భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటూ...

శ్రీమతి & శ్రీ సత్యజిత్ కౌర్ జబ్బల్ దందుమణి గారు

మేనేజర్, పార్క్‌లేన్ బ్రాంచి, 5/2, అరందల్‌పేట, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుంటూరు

కుటుంబసభ్యులు: గుర్‌ప్రీత్ కౌర్, మనీషా, ప్రాప్తిపూర్తిమ, శ్రీవత్స

FURNITURE & LIFESTYLE EXPO™

సగం ధరకు ఫర్నిచర్ అమ్మకం

ప్రైమింగ్ : 10.30 AM - 8.30 PM

27, 28 ఫిబ్రవరి & 1, 2 మార్చి - 2026

ఎ కన్వెన్షన్ సెంటర్, గుంటూరు

అమరావతి రోడ్, హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎదురుగా

నేడు గ్రాండ్ ఓపెనింగ్ • ఉచిత ప్రవేశం

PROMPT | VISITORS ENQUIRY : 8925517412 | 7845769332

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

చంద్రమౌళి నగర్ బ్రాంచ్, జవహర్ నాథ్ యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024, E-Mail : iob1178@iob.in.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటర్ **ఎన్.ఎస్.డి. ఎంటర్‌ప్రైజెస్** బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/జామీనుదారులు వారు **రేం:31-01-2026** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.3,80,51,410.07** పై (అక్షరాల మూడు కోట్ల ఎనభై లక్షల యాభై ఒక్క వేల నాలుగు వందల పది రూపాయలు ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, బ్యాంకు చార్జీలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన **ఐడిబిఐ ఓవర్సీస్ బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచి** యొక్క అధీకృత అధికారి వారిచే **చంద్రశేఖర్ పాత్రో**వవారు వారుచేతిలోని బ్యాంక్ కాగితాలు/అభిప్రాయాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే"** **"ఏది ఏలా ఉంటే అలాగే"** మరియు **"అర్థవ్ మరి ఏది ఉన్నదో అది"** పద్ధతి పై **తేది.16-03-2026** పగ్రియంచబడును మరియు ప్రస్తుతం బకాయిపడిన మరియు ప్రస్తుతం బకాయిపడిన (అసలు) మరియు వడ్డీలు(అసలు) ఇందుమూలముగా మినహాయించబడినవి.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **ఐడిబిఐ ఓవర్సీస్** బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం రాబోయు బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ అప్పులను **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే"** & **"ఏది ఉంటే అది"** అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కులో సెక్యూర్డ్ (ఎన్‌హెర్స్డ్‌మెంట్) రూల్స్ 9(1)0 లోని 3(జి) (ప్రకారం బాకీచేసిన రశీదులను జామీనుదారు మీద పంపించడం జరుగుతుంది. దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 19(4) (ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి కొరకు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించారు. దిగువ సంతకందారు **సెక్యూర్డ్ క్రెడిటర్(బకాయిదారు)** వారు ఇ-వేలం హెచ్‌టిపిసిఎల్ https://baanknet.com నందు గల ఇ-వేలం పోర్టల్‌నందు సదరు అమ్మకం నిర్వహించారు.

ఋణగ్రహీత/జామీనుదారుల పేరు & చిరునామా : మెస్సర్స్ టిక్ పార్క్ ప్రాపర్టీస్, భాగస్వామ్య సంస్థ, జి.టి. రోడ్డు, దినకోండ్రపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. **ప్రతినిధులు** చామర్లపల్లి పార్టనర్స్ : **శ్రీ మహేంద్ర మాధవరావు (మేనేజింగ్ పార్టనర్ / తనఖాదారు/ హామీదారు)**, జి.టి. రోడ్డు, దినకోండ్రపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. **శ్రీమతి పద్మావతి** నాగరాజు కమారి, భర్త : శ్రీ మహేంద్ర మాధవరావు **(పార్టనర్/తనఖాదారు/హామీదారు)**, జి.టి. రోడ్డు, దినకోండ్రపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. **శ్రీ మహేంద్ర మాధవరావు (